

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 09

సంచిక : 05

కార్తిక శుద్ధ పౌర్ణమి

నవంబర్ 5, 2025

## నేపథ్యం:

## భగవంతుడే అంతా చేస్తుంటే - మనకు అహంకారం ఎందుకు?

| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | **Steps for Seeing Baba in All**<br>**ఈ సత్సంగంలో సార్ "భగవంతుడు అంతటా (అన్ని జీవులు, అన్ని పరిస్థితులు) ఉన్నాడు" అనేది గుర్తించటం మొదటి మెట్టు, మనకు ఏ సంఘటన జరుగుతున్నా అంతా భగవంతుడే చేస్తున్నాడు అనేది గుర్తిస్తూ ఉంటే అహంకారం తొలగిపోతుంది అని చెపుతున్నారు.** |
|---|---|



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**ఇందుగలడందు లేడని సందేహము వలదు - చక్రి సర్వోపగతుండు !**

**ఎందెందు వెదకి చూచిన అందందే గలడు - దానవాగ్రణి వింటే !!**

## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| భక్తుల అనుభవాలు | 10 |
| శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 17 |
| సార్ సత్సంగం | 26 |
| మహాత్ముల వాక్యాలు | 31 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి






సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

## నిత్య జీవనములో సద్గురుని పాత్ర :

అజ్ఞానంలో మ్రగ్గుతూ, కష్టాలలో లేదా, కోరికలతో ఉన్న మనను అక్కున చేర్చుకుని, సమర్ధుడైన సద్గురువు వారి అపార కరుణతో, వారి దివ్యత్వాన్ని, దు:ఖనివృత్తి మార్గాన్ని ఎరుక పరచుట ఆరంభమయ్యాక మనం చేయవలసినది ఏమిటి ?


“అట్టి సద్గురుని అపార కరుణను, మన మీద వారికుండే ప్రేమను గుర్తిస్తూ, వారు అందించే ఆచరణ, బోధలకు అనుగుణమైన రీతిన జివించ యత్నిస్తూ, వారికి కృతజ్ఞులమై ఉండడమే” అని శ్రీ మాస్టారు, శ్రీ సార్ ల జీవిత జీవన విధానాలు, బోధలు తెలుపుతాయి.

అయితే అట్టి సద్గురువు మనకు నిరంతరం మేలు చేస్తున్నా, ఎన్నో కష్టాల నుండి-మన ప్రార్ధన లేకుండానే గట్టెక్కిస్తున్నా, సామ- దాన- భేద- దండోపాయాలతో మనలను సంస్కరిస్తూ ధర్మము, తృప్తి-శాంతి కలిగే ఆనంద మార్గాలలో నడిపించే అనుభవాలను ఇస్తున్నా, వారి దివ్యత్వాన్ని, కర్తృత్వాన్ని, సామర్థ్యాన్ని, సాంగత్యాన్ని, ప్రేమను మన నుండి మరుగుపరిచేది ఏమిటి ?


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ దర్గాస్వామి

మనం సద్గురు సన్నిధిని తరచూ, నిరంతరమూ ఎందుకు గుర్తించి పరవశించ లేకపోతాము? వారు ప్రసాదించిన, ప్రసాదించే దివ్య అనుభవాలను సైతం, కనీసం మనకు ప్రీతికరమైన దైనందిన లౌకిక కార్యముల అంతపాటి కూడా గుర్తించి పరవశించ లేకపోవటానికి కారణం ఏమిటి?

శ్రీ మాష్టారు, శ్రీ సుబ్బరామయ్య సార్ వంటి మహాత్ములు నిరంతరం సాయినాథుడు, స్వామివారు నడిపించే తీరును చూచి ఎంతగానో పరవశిస్తూ ఉండిపోగలగడానికి, అద్భుతమైన వారి కృప, సామర్థ్యాలను గుర్తించడానికి, నిత్యజీవన సంఘటనల మాటున సద్గురు కర్తృత్వాన్ని, వారి వల్లనే జరగటం గుర్తించి, ఈ సంఘటనలలో మెదిలే వ్యక్తులు-పరిస్థితులకు ఆపాదించక "అల్లా మాలిక్" గా ఉండే విశ్వప్రాణ విలాసాన్ని గుర్తించుటకు వారు చేసినది, చేయమని మనకు సూచించినవి ఏమిటి?

### సద్గురుని పరిచయం - ఆశ్రయం:

శ్రీ మాస్టారు సాయిలీలామృతంలో "**కష్టాలు-కోరికలతో సద్గురుని ఆశ్రయించిన భక్తుడు, వారి చరిత్ర పారాయణ, లీలలు-బోధలు చదువుతూ వారి సాంగత్యాన్ని అనుభవిస్తూ ఉండడం, ఆ అభ్యాసం వల్ల సద్గురువు తనకు మంచిది కానిది ఏదీ జరుగనివ్వరు అన్న విశ్వాసం, ఆ పై వారి చరిత్ర పారాయణ-మననం వల్ల తృప్తిగా ఉంటుంది**" అనే మార్పు వస్తుంది అని చెబుతారు. సద్గురువును ఆశ్రయించడం అంటే "వారి చరిత్ర పారాయణ,

లీలలు-బోధల మననము, వాటి ఆచరణకు చేసే హృదయ పూర్వక ప్రయత్నములో మనకు సద్గురువు ప్రసాదించిన అనుభవాలను మరల-మరల తరచి చూసుకుని, నెమరు వేసుకుని వారి దివ్యత్వాన్ని, మనపై వారికి గల ప్రేమను గుర్తించి పరవశించడం" ప్రధానాంశాలుగా తోస్తాయి.

ఇట్టి మార్పు, పరిణితి, సద్గురు మానసిక సాంగత్యము, "సద్గురువు మనకు మంచిది కానిదేది జరుగనివ్వరు" అన్న దృఢమైన విశ్వాసాన్ని, అట్టి సద్గురు కృప పొందడానికి "వారి స్మరణ మాత్రమే ఆలంబన, మార్గము" అన్న అవగాహనను, కష్టాలు కల్గినా శ్రీ మాస్టారు వివరించిన "నమే భక్త ప్రణశ్యతి - నా భక్తుడు నశించడు, బాధ పడడు" అన్న మానసిక స్థితికి చేరుస్తుంది. "వాళ్లు ఉండేదాన్ని బట్టి కదయ్యా - మనం ఉండేది", "నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే ....?" అన్న రీతి, ఇట్టి భావన, అవగాహన వల్ల (అట్టి భక్తులకు) మరింతగా సద్గురు కృపను గుర్తించగల, అనుభవించగల మార్గం సుగమమవుతుంది అని, శ్రీ మాష్టారితో, మహాత్ములతో సన్నిహితంగా జీవించిన ఎందరి జీవితానుభవాలో తెలుపుతాయి.

శ్రీ మాష్టారిని శ్రీ సాయి, శ్రీ సార్ ను మాష్టారు-స్వామి దగ్గరకు తీసుకొన్న సన్నివేశాలు, మనను శ్రీ మాష్టారు, సార్ దగ్గరకు తీసుకొన్న సన్నివేశాలు హృదయ పూర్వకంగా స్మరించి ముందుకు సాగుదాం.

అందులో గురువు అపార కరుణ - సామర్ధ్యము హృదయగతం చేసుకొంటూ మన జీవిత అనుభవములన్నింటిని నియమించి నడిపించే "సద్గురుని" పై ఎరుక అనుక్షణం ప్రసాదించమని ప్రార్ధిస్తూ కృతజ్ఞతగా మన కర్తవ్యాన్ని ఎరుకపరచి నిరంతరం నడపించమని విన్నవించుకొందాం.

## <u>సద్గురుని ఎరుక - తరింపుకు మార్గం</u> :

శ్రీ సార్ పెరటిలో కమలాఫలాల చెట్టుకి నారదబ్బకాయలు కాయించిన అనుభవం వివరిస్తూ "స్వామి కమలా చెట్టుకి నార దబ్బ కాయలు కాసేటట్లు చేయించినా, నేను మొదట గుర్తించలేదు. స్పష్టంగా స్వామి వారే ఆ విధంగా చేశారని గుర్తింపు ఇప్పుడైనా ఎందుకు కలిగింది? అంటే వారే ఎరుక కలిగించారు. "చూచి నేర్చుకో" అనే పుస్తకంలో వ్రాస్తూ, వ్రాస్తూ ఉన్నా ఆ సమయంలో; మనసుని స్వామిపై నిలుపుట వల్ల పుణ్యం జమ అయ్యి, స్వామి చేసే దివ్య లీల (కమలాఫలాల చెట్టుకి నారదబ్బకాయలు కాయటం) గుర్తింపు కలిగింది" అంటారు.


అంటే స్వామిసేవలో మన తుప్పు-పాపం వదలకొట్టబడుతూ, పుణ్యం పెరిగితేనే కానీ, స్వామి కరుణతో మనకు అనుగ్రహించే దివ్యానుభవాల పట్ల సైతం గుర్తింపు కలగదన్నమాట. అట్టి గుర్తింపు కలగకుంటే మనకు కృతజ్ఞత


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

కలిగేది ఎలా? మన మనస్సు వారిపై నిలిచేది ఎట్లా? అది లేకుంటే వారి సూచనలు, భోధలననుసరించి మనం తరించే మార్గమేది?

ఇలా స్వామి మనకు చేసే మేలును గుర్తించుటకు, **శ్రీ సార్-మాస్టార్లు అందించిన ముఖ్య సాధనలు "Live at the Present Moment", "నిరంతరం సాయి మన వైపు చూస్తుంటే, మనం గుర్తించక ఎటో చూడడం అపచారం కదా !" , "మరుపే-మరణము", "కర్మ సుకౌశలము - భావశుద్ధి", "ఆదిలో అపరాధం ఎవరిది?", "శ్రీ మహా విష్ణురాజ్ఞయా ....." అన్న సంకల్పం.** ఈ బోధలు అన్నీ శ్రీ మాస్టర్ - సద్గురుని కర్తృత్వము గుర్తించేందుకు, మన జీవిత సంఘటనలకు సాక్షిగా ఉంటూనే, వాటిని శాసించి నడిపించే దైవాన్ని గుర్తించేందుకు, వారి కృపకు పరవశించేందుకు అందించిన మార్గాలు అని "శ్రీ మాష్టారి భోధామృతం" లో వివరించారు.

సార్ కి జరిగిన ప్రతి విషయంలోనూ శ్రీ స్వామి ఎలా రక్షించారు, చేశారు అనేది విశ్లేషించి నిర్ధారించేవారు. కొన్ని సంఘటనలను స్మరించుకుందాము!

### 10 సంవత్సరాల వయసులో శేషయ్య నెల్లూరులో తప్పించుకోడం:

అడ్రస్ - అడగటం - తెలియని 10 సం || ల శేషయ్య ఒక స్నేహితుడు సైకిల్ లో తీసుకెళ్ళి నెల్లూరులో వదలేయగా - తప్పిపోయినప్పుడు చిత్రంగా అంతపెద్ద ఊరులో వారి చుట్టాల ఇంటి ముందుగా వెళ్ళడం - సరిగా ఆ

సమయానికే వాళ్ళ బంధువు బయటకు చెత్త పడేయాలని వచ్చి శేషయ్యను చూసి, అరె! తెలియని పిల్లాడు ఒక్కడే తిరుగుతున్నాడే అని స్ఫురించి అడగటం ఎంత చిత్రం ! ఈ సన్నివేశంలో శ్రీ సార్ విశ్లేషణ

**వీడికి ప్రారబ్ధముండి తిరిగినా స్వామి కృపలేకుంటే వాళ్ళ యింటిముందే పోవాలా? అప్పుడే ఆమె విస్తర పారెయ్యను రావాలా. (ప్రతి రోజు లాగా) గోడ ఇవతల (ఇంటి పెరట్లో) నుండి విస్తర పారేసినా వీడు కనిపించడు. ఆమెను ఆలోచనలో పడేసి గోడవతలకు తీసుకు వచ్చారు. ఇద్దరికీ మధ్య దూరం ఎక్కువైనా ఒకరినొకరు చూచుకోరు గనుక కలుసుకునే ప్రశక్తే లేదు. శ్రీ స్వామి వారు భక్త రక్షణ చేయడం ఎంతో చిత్రంగా ఉంటుంది. "వాళ్ళుండేదాన్ని బట్టయ్యా మనముండేది" అన్న శ్రీ స్వామి వారి మాటలు అక్షరాలా నిజమని నిరూపిస్తున్నారు.**

### బస్సు తప్పగొట్టడం :


నా కుమార్తె వివాహానికి ఇక రెండు రోజులే ఉన్నాయి. నాతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాలని కాబోయే అల్లుని అన్న వాళ్ళు రెండు మార్లు వచ్చినా నేను ఇంటిలో లేను. ఇప్పుడు నాకు కాబోయే అల్లుడే వస్తున్నాడు. కానీ ఆ విషయం నాకు తెలియదు. నేను గొలగమూడిలో ప్రహరీ బయట టెంకాయలు కొట్టే చోట బస్సు ఎక్కేందుకు సంచి పట్టుకొని నిలుచొని ఉన్నాను. పది గజాల దూరంలో బస్సు నిలబడి ఉంది. కండక్టరు నన్ను రమ్మని పిలుస్తున్నాడు. నేను కళ్ళు తెరిచే ఉన్నాను, కానీ మన లోకంలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

లేను. తిరిగి మన లోకంలోకి వచ్చేసరికి బస్సు చాలా దూరం వెళ్ళిపోయింది. **పక్కనే ఉన్న బస్సు పోగొట్టుకున్నందుకు నన్ను నేను నిందించుకుంటూ ఇంటికి వెళ్ళి కుర్చీలో కూర్చోగానే కాబోయే అల్లుడు మోటార్ బైక్ మీద వచ్చి హారన్ కొట్టాడు. అప్పుడు కూడ నేను వారికి దొరకకపోతే పెండ్లి ఆగిపోవడం ఖాయం. ఇది తెలిసే శ్రీ స్వామివారు నన్ను ఎక్కకుండా ఆపేశారు.** మోటార్ బైక్ మీద బస్సుకంటే ముందే నెల్లూరు చేరాను. వివాహం సకాలంలో సలక్షణంగా జరిపించారు శ్రీ స్వామివారు.

**ఈ సన్నివేశంలో శ్రీ స్వామివారిని ఇలాంటి సన్నివేశం కూర్చమని నేను ప్రార్థించానా? లేనే లేదు. ఆ మహనీయునికి సర్వం తెలుసు గనుక నాకవసరమైంది వారు చేస్తున్నారు. బస్సు తప్పిపోయినప్పుడు బాధగానే ఉంది. కానీ అది కూడా మన మంచికే జరిగింది. ఈ సత్యాన్ని సర్వకాలాలలోను గుర్తుంచుకుంటే ఇక చింతకు తావేలేదు.**

ఇట్టి ఎన్నో సన్నివేశాలు "గురు స్తుతి" అనే గ్రంథములో గుర్తించవచ్చు!


**మనకు ప్రసాదించే నిత్య అనుభావాలను, ఆ అనుభవాలలో వ్యక్తం అయ్యే (నటించే) వ్యక్తులు - మనతో సహా - (కల్పించే) పరిస్థితులు - సంఘటనలు సద్గురువే అయి మన అజ్ఞానాన్ని విచ్ఛిన్నం చేసి - తృప్తి శాంతి ప్రసాదించుటకు మనపై కరుణతో సద్గురువు నర్తించే విలాసంగా గుర్తించగల జీవన కళను అనుగ్రహించమని హృదయపూర్వక ప్రయత్నంతో ప్రార్థిద్దాం.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## భక్తుల అనుభవాలు


**రామకృష్ణ, హైదరాబాద్,** తనకు 2001 నుండి శ్రీ సార్ తో గల అనుభవాలను ఇలా పంచుకొంటున్నారు.

నవంబర్ 2004 లో బెంగళూరులో పడుకుని ఉంటే పొద్దున్న ఐదు-ఆరు గంటల మధ్య చీరాలస్వామి "రామకృష్ణ నువ్వు అర్జెంటుగా గొలగమూడి వచ్చేసేయి" అని స్వప్న దర్శనం-సందేశం ఇచ్చారు. అప్పుడు సినిమాలో లాగా, సార్ పాదాలు క్రిందకు వస్తూ ఉన్నాయి. తలెత్తి చూసేసరికి సారే ఉన్నారు. చీరాల స్వామి, సార్ లాగా ఉన్నాడు. సర్లే ఓకే! మహనీయుడు చెప్పాడని గొలగమూడి స్టార్ట్ అయ్యాం. అప్పుడే మా అన్నకు జాబ్ వచ్చింది. ఇంకా ఫస్ట్ month శాలరీ కూడా రాలేదు. మేము డబ్బులు ఎలాగా? అనుకుంటున్నాం. కరెక్ట్ గా ఒక వ్యక్తి బండిలో వచ్చారు. 300 చేతిలో పెట్టాడు. గొలగమూడి ఎట్లా పోవాలో నాకు తెలియదు. ప్లాన్ చేసుకుంటున్నాను! బస్సులోనా, ట్రైన్ లోనా అని. బస్టాండ్ కి వచ్చాక మా అన్న ఎట్లా పోవాలో తెలుసా? అన్నాడు. తెలియదు కడప బస్సా అంటే, కాదు తిరుపతి పోయి నెల్లూరు బస్సు ఎక్కి వెళ్ళు. గూడూరు దగ్గర వచ్చేసరికి బస్సు చెడిపోయింది. వేరే బస్సులో పంపించారు. రాత్రి స్వామి దగ్గర అన్నం తిని పడుకున్నాను. పొద్దున్నే సార్ దగ్గరికి పోయి డోర్ కొట్టా! ఇప్పటికీ నాకు బాగా గుర్తు. సార్ రెండు చేతులతో డోర్ తీశారు. అది నవంబర్ 18 లేదా 19వ తారీకు. ఎందుకంటే నా 41 రోజులు జనవరి ఫస్ట్ కి అయింది. నేను అనుకునేవాడిని. ఈసారి 41 రోజులు మండలం

అప్పటినుండి జీవితం నూతనంగా అయి పోతుందేమో? ఈ ఇయర్ బాగుంటుందని అనుకున్నాను. బాగుందో లేదో, అవేమీ తెలియదు కానీ ఒక సంవత్సరం అంతా ఒక సూట్ కేసు అవే బట్టలు. ఆ 41 రోజులు ఒక లీల జరిగేది. అదేమిటంటే వెళ్ళిన మూడు నాలుగు  రోజులకు శ్రీ సార్ "18 / 19 వ తారీకు వచ్చావు కదా! గుళ్లో నాకేమీ కనపడలేదే?" అన్నారు. నేను ధునికి 108 ప్రదక్షిణలు చేస్తున్నాను సార్ అన్నాను. అదేంటి? అట్టా కాదు. మూడు గంటలు తక్కువ కాకుండా చేయాలి. ధునికి చేస్తున్నావంటే అరగంటలో అయిపోతుంది, అన్నారు. సరే అయితే నా ఒపీనియన్ పొద్దున్నే 7 నుంచి 10 చేస్తే అయిపోతుంది మన పని, మూడు గంటలు సరిపోతాయి అనుకున్నాను. నా అదృష్టం కొద్ది ఒక నెల క్రితమే సాయి మాస్టర్ నిలయానికి లాప్టాప్ వచ్చింది. నా దగ్గర పెన్ డ్రైవ్ లో నెల్లూరు పోయి సినిమాలు పెట్టడం, రాత్రి చూడటం. కానీ ఈ టైం నాకు కుదిరేది కాదు. 7 నుండి 10 గంటల వరకు ప్రదక్షిణలు చేయడం తర్వాత టైం లో ఏదైనా చేద్దాం అనుకునేవాడిని. సార్ అప్పుడే పూజ మానేశారు గుళ్లో. నాకు ఇప్పటికీ బాగా గుర్తు. గుడికి 7 to 10 ప్రదక్షిణాలు స్టార్ట్ చేస్తా. సార్ ఎందుకో అక్కడ ఖాళీగా కూర్చుని ఉంటారేమో మనం పోయి కూర్చుందాం అనిపించేది. అప్పటికే భరద్వాజ మాస్టారు రచనలు బాగా చదివి ఉన్నాం. అక్కడ భరద్వాజ్ మాస్టారు గారి రచనలలో అగ్ని దగ్గర మనం తడి బట్టలు ఆర్పమని చెప్పక్కరలేదు, వాటంతావే ఆరిపోతాయి. మహనీయుల దగ్గర అంతే అని ఉంది. నాకెందుకో సార్ దగ్గర కూర్చుంటే బాగుంటుందని









అనిపించేది. ఎందుకో సార్ ఒక్కడే అక్కడ (సాయి మాష్టర్ నిలయంలో) కూర్చుని ఉంటారనిపిస్తోంది కదా, వచ్చి చూసి సార్ లేకపోతే మళ్లీ ప్రదక్షిణాలు చేసుకుందామని వచ్చేవాడిని. కరెక్ట్ గా 41 రోజులు నేను రావడం సార్ కూర్చుని ఉండడం, లేదంటే సార్ అట్లా వస్తుంటే నేను ఇట్లా రావడం. సార్ అక్కడ చాపేసుకుని కూర్చుంటారు. నేనక్కడ కూర్చునేవాడిని. ఇంకేం లేదు. ఫస్ట్ లో సార్ ఆయనే చాప వేసుకునేవారు. తర్వాత నేను వేసే వాడిని. సార్ ఏం చెప్పారు, నేనేమీ విన్నాను అంటే ఏమీ లేదు. సార్ ని అట్లా చూస్తూ ఉండేవాడిని. ఒక 10 to 15 రోజులు ఇట్లా అయింది. తర్వాత సార్ బుక్ ఇచ్చి చదవమనేవారు. నేను చదువుతూ ఉండేవాడిని. సార్ పడుకున్నారు అని ఆపేస్తే ఒక ఐదు నిమిషాలకు లేచి మళ్లీ చదువు అనేవారు. చదివేవాడిని. నాకేమీ అర్థం కాలేదు. రోజూ ఇదే విధి. ఒకసారి అట్లా బయటికి పోయి వద్దాం అంటే "ఎందుకు! రేపు పోవచ్చులే! ఈ పొద్దు వద్దు" అనేవారు. 41 రోజులు జనవరి 1 దాకా ఇదే స్టోరీ! సార్ దగ్గరకు రావడం. బుక్ చదవడం. లేదంటే కూర్చోవడం. రోజు ఉదయం 7 to 12:30 వరకు ఇదే జరిగేది.

కొన్ని రోజులు తర్వాత ఒక ఆవిడకి ఏదో ప్రాబ్లం ఉంది. ఆవిడ సార్ దగ్గరకు వచ్చి అందరూ జపమాలలు పట్టుకుని 108 ప్రదక్షణలు చేస్తున్నారు. నాకు జపమాల కావాలి అన్నది, ఎందుకమ్మా జపమాల! అని, రేపు ఇస్తాను అన్నాడు. **పురికోస తీసుకుని దానికి 108 ముడులు వేసి ఇచ్చినాడు!** నాకు సార్ దగ్గర భలే ఇష్టం ఇలాంటివి. జపమాల ఇస్తూ మీ వాడిని ఊరికే

ఉండకుండా కొప్పరపీచు తీసుకుని ఒక్కొక్క ఈను తీస్తూ "ఓం నారాయణ - ఆదినారాయణ" అంటూ చెయ్యమన్నారు. వాళ్ళ కొడుకు సరిగ్గా చదువుకోకుండా ఎప్పుడూ ఆటలాడుతూ ఉండేవాడు. సార్ ఏం చేస్తున్నావు పొద్దుట నుంచి అని అడిగితే ఇది చేస్తున్న (ఆట) ఏం చేయమంటావు అన్నాడట. సార్ కి అతని ముఖం చూస్తే ఏం చెప్పాలని కూడా అనిపించలేదు. వాళ్ల దగ్గర 108 కొబ్బరికాయలు వేసే డబ్బులు లేవు. అందుకని సార్ ఆ అబ్బాయిని కొబ్బరి పీచు తీసుకుని **"ఓం నారాయణ-ఆదినారాయణ" చేసి ధునిలో వేయమన్నారు. లేదా బియ్యాన్ని తీసుకుని "ఓం నారాయణ- ఆది నారాయణ" అంటూ చేసి వెయ్యమన్నారు.** సార్ ఆవిడకు ఇలా చెప్తున్నా "ఇది నాకు కూడా చెబుతున్నారు" అని అనిపించేది కాదు. కానీ తరువాత మనం కూడా ఖాళీగా ఉన్నప్పుడు ఇలా చేయొచ్చు కదా! అని చెప్పి ఆవేశంలో పిడికెడు బియ్యం తీసుకుని చేస్తున్నా. ఎంతకీ అవ్వట్లేదు కొంచెం కూడా! పిడికెడు బియ్యం నామస్మరణకి రోజంతా పడుతుంది. ఇలా కాదు అని మూడు వేళ్లతో తీసుకోవటం మొదలు పెట్టాను. అంతా అయ్యాక సార్ కి ఆ బియ్యం ఇవ్వాలి. నాకు ముడులు వేయడము, పొట్లం కట్టడం రాదు కనుక! వెళ్లేటప్పుడు సార్ కి ఇస్తే "ముడులు ఎలా వేస్తావు?" అంటూ పొట్లం కట్టిస్తే నేను అది గుండంలో వేస్తా.

సార్ బుక్స్ ప్రింట్ అయి వచ్చిన వాటికి కట్టిన దారం ఆదా చేసి వాడేవారు. నేను కొత్త దారం కొంటాను అన్నా ఏ అయ్యా ఉండు, అంటూ

ఒక డబ్బా తెచ్చి నా ముందర పెట్టాడు. ఆ డబ్బా నిండా ముడులలో ఉన్న దారం. ఏంటి సార్ ఇదంతా అంటే? రామకృష్ణ! **ఇదంతా కొన్న దారం కాదు. టిఫిన్లు కట్టేసి వచ్చిన దారం** అన్నారు. చిన్నప్పటి నుండి మా ఫ్యామిలీలో మా అమ్మ అలా చేస్తూ ఉండేది. ఓహో! ఇంత పద్ధతిగా ఉంటే జీవితం ఎంత బాగుంటుంది? అనుకునేవాడిని. సార్ దగ్గర నాకు ఇలాంటివి చాలా ఇష్టం. ఇలా 4 to 5 సంవత్సరాలు... ఇలాంటి వెన్నో సార్ దగ్గర ఉండడం వలన నేను, శివరత్నం ఎన్నో చూసే వాళ్ళము. సార్ ఎంత పద్ధతిగా, ఎంత బ్యూటిఫుల్ గా బ్రతకడం చూసి, ఇలా బతకాలి, ఇలా బతకాలి అనిపించేది.

ఒకరోజు "ఎప్పుడూ పోయి ఏంటి, సార్ దగ్గర కూర్చునేది?". నెల్లూరు పోయి ఒక టీ త్రాగి, సినిమా చూసి వద్దాం! అనిపించింది. నేను పోవడం బస్సు అట్లా (అనికేపల్లి వైపు) పోయింది. సర్లే బస్సు తిరిగి రావడానికి ఐదు నిమిషాలు ఉంది కదా, టైం వేస్ట్ చేయడం ఎందుకు? సార్ దగ్గర కూర్చుందామని మళ్లీ వెళ్లి వచ్చేసరికి, మళ్ళీ బస్సు (గొలగమూడి నుండి నెల్లూరు) పోయేది. "ఏంటి తలనొప్పి? సర్లే సార్ దగ్గర కూర్చుందాం" అని వెళ్లి కూర్చున్నా. సార్ గమనిస్తూనే ఉన్నారు. ఏంది అంటే? ఏం లేదు అన్నాను. "ఈ రోజు ఏరినట్లు లేదే?" అన్నారు. అప్పుడు గుర్తొచ్చింది. ఆ రోజు బియ్యం ఏరలేదని!! అప్పుడు వెళ్లి స్టార్ట్ చేసే వాడిని.


ఇలా 41 రోజులు ఉందామనుకున్నవాడిని ఒక సంవత్సరం ఉన్నా! అబ్బా నరకం కనపడింది!! "సాయి లీలామృతం" లో చదువుతూ,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సద్గురువు దగ్గర మనమైతే బాగా చేసే వాణ్ణి అని అనుకునేవాడిని. కానీ అస్సలు చెయ్యలేము. నేను, ఒక అబ్బాయి నాకు బాగున్నప్పుడు ఆ అబ్బాయికి బాలేక రామకృష్ణ పరిస్థితి ఇలా ఉంది, అంటే నేను క్లాస్ పీకే వాడిని. "రోడ్డు వెయ్యాలంటే.. ముందు రోడ్డు పగలకొట్టాలి.." అనేవాడిని. ఫస్ట్ నువ్వు పగల కొట్టుకో, నాకేంటి నువ్వు చెప్పేది! అనేవాడు. జోగి, జోగి రాసుకుంటే బూడిద రాలుతుందని, ఆ రూములో తెగ కొట్లాడుకునే వాళ్ళం. ఇప్పటికీ కూడా "ఎంత గోల్డెన్ పీరియడ్ మిస్ అయ్యాం! సార్ దగ్గర" అనిపిస్తుంది. నాకు మూడ్ బాలేనప్పుడు అతను చెప్తే నేను కూడా భలే తిట్టేవాడిని. ఏంటి మన బతుకులు? మా అన్న స్వామి దగ్గరికి వస్తే తప్ప రెండు ఇడ్లీలు కూడా కొనుక్కు తినలేము. ఏంటి మన పరిస్థితి? అంతా ఇట్లే బాధపడుతూ ఉండేవాళ్ళం. ఇలా గడిచి పోతా వుంది.

ఒకరోజు సార్ ఎదురుగా, దగ్గరగా కూర్చున్నాను. ఇప్పటికీ బాగా గుర్తు. "భగవంతుడిని ఏం కోరుకున్నావు రామకృష్ణా?" అన్నారు సార్. తలదించుకున్నాను. రెండోసారి "ఏం కోరుకున్నావు" అన్నాడు. నేనేం చెప్పట్లేదు సార్ కి. రామకృష్ణ! భరద్వాజ మాస్టారు సుబ్బలక్ష్మమ్మ గారిని నీకేమైనా కోరికలు ఉంటే చెప్పమన్నారు. ఏముంది మాస్టారు? పిల్లలు వృద్ధిలోకి రావాలి, మంచి వైఫ్ రావాలి, ఇల్లు వాకిలి ఉండాలి, ఇవే కదా! కోరుకునేది. నాకు అప్పుడు అది గుర్తు వచ్చి నేను అదే చెప్పేసా. ఒక జాబు రావాలా, మంచి అమ్మాయి రావాలా అన్నాను. ఇప్పటికీ గుర్తు. అప్పుడు సార్, అది కాదు కోరుకునేది! అన్నారు. "నాకేమీ జీవితం గురించి

ఇంతకన్నా ఏం తెలీదు" అన్నాను. అదికాదు రామకృష్ణ! భరద్వాజ మాస్టారు చెప్పింది నీకు చెబుతున్నా, అంటూ **"నా జీవితాన్ని నీ చేతిలోనికి తీసుకుని నీ ఇష్టానుసారం నడిపించు" ఇదొక్కటే కోరుకో! ఇంకెప్పుడూ ఏదీ కోరుకోకు** అని చెప్పారు. అప్పటినుంచి ఇప్పటివరకు నాకు ఎన్ని ప్రాబ్లమ్స్ ఉన్నా కానీ సుబ్బరామయ్య సార్ అది చెప్పారు కనుక అదే కోరు కుంటున్నాను.

ఓం గురుభ్యోనమః

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

OM

గొలగమూడి

23-07-05

Dear Sai!

"శ్రీ గురుచరిత్ర, శ్రీ సాయిచరిత్ర మానవజాతికి రెండు కన్నుల వంటివి" అన్నారు శ్రీ మాస్టారు. దైవం ఎట్లా కనబడతాడు? అంటే మాధవదాసు చరిత్ర, బ్రహ్మంగారి చరిత్ర చదవమన్నారు. వీటన్నింటిలో శిష్యుల యొక్క గొప్పతనం, శిష్యరికం యొక్క top పవిత్రత గురువాజ్ఞను పాటించడంలో ఇమిడి ఉంది. నువ్వే నడిపించు, అంటూ తన ప్రయత్నమే లేకుండా కూర్చున్నారా? ఎండిన మేడికొమ్మ ఇచ్చి నీళ్లు పోయమంటే, ఓరి పిచ్చి

స్వామి బ్రతుకుతుందా? అని కూర్చోలేదు. నీరు నిర్విరామంగా పోసి సఫలుడు అయ్యాడు. మాలంభాయికి కటిక నేల, మంచినీరు విధిస్తే వారి ఆజ్ఞ అనుసారం ఆచరించి, చచ్చింది. కానీ ఆ దయామయుడు బ్రతికించాడు. కుక్క డోలులో నీరు త్రాగమంటే గురువాజ్ఞే ధ్యేయమని త్రాగి సాఫల్య మొందాడు. నీరు తెమ్మని అరణ్యంలో మాధవదాసుని పంపితే, శక్తివంచన లేకుండా నీటి కొరకు ప్రయత్నించాడు. కనుకనే హంసల రూపంలో గురుడే నీరు చూపిస్తాడు. ఋణానుబంధానుసారం ఈటెలసానికి గాడిదలు కాచి, ఋణానుబంధం తీరగానే సఫలీకృతుడయ్యాడు. శ్రీ స్వామివారి ఆజ్ఞను హృదయపూర్వకంగా ఆచరించి తరించే ప్రయత్నం చేద్దాం. ఇంద్రియలోలత తీవ్ర ప్రయత్నంతో నిరోధిద్దాం.

పెసల సుబ్బరామయ్య

---------------------శ్రీ సద్గురు దేవా శరణం శరణం ---------------------------

OM

గొలగమూడి

26-07-05

Dear Sai!

20.07.05 న వ్రాసిన లెటర్ లో నా దుస్థితి వెల్లడించుకొని అని వ్రాశావు. నీకు దుస్థితి కలిగిందని తలంచుచున్నావా? అలా భావించినట్లయితే "దుఃఖము, భయము, ఆందోళన ఉంటే ఆయన యందు విశ్వాసం లేనట్లే"



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

అంటారు మాస్టారు గారు. ఇది అక్షర సత్యం. నీకంటే దుస్థితిలో ఉన్న వారెందరున్నారో ఊహించవా? నీకు Eligibility టెస్ట్ అయ్యాక చెబుతాను. ఆ ప్రదేశాలు మద్రాసులోనే ఉన్నాయి. అక్కడికి అమ్మా, నువ్వు వెళ్లి ఆ ప్రదేశాలు చూస్తే దుస్థితిలో మనమా, వారా ఉన్నది? అనేది తెలుస్తుంది. మనము కోటానుకోట్ల రెట్లు వారి కంటే ఉన్నతమైన స్థితిలో ఉన్నాము. **ఇప్పుడు నీవు చేయవలసిన ప్రార్థన, ప్రయత్నం ఒక్కటే! తమరు ఆజ్ఞాపించిన పనిని మీకు ప్రీతి పూర్వకంగా నెరవేర్చునట్లు చేసేటట్లు చేయవే ప్రభు.** ఇంద్రియలోలుడనే చేస్తావో, కఠోర నియమపాలన చేయిస్తారో అదంతా వారికే వదులు. Subconsious లో ఉండే మలినాన్ని బయటకు తోడేస్తున్నారు. **మన ప్రయత్నం అంతా వారిచ్చిన పని చేయడమే.** ఇంద్రియ లోలత, సోమరితనముతో ఉండి ఆయనను ప్రార్థించమనడం లేదు. వాటిపై యుద్ధము చేస్తూనే, మనకు ఇచ్చిన పని చాలా టాప్ గా నిర్వహించాలి. గురువుగారికి మన హృదయపూర్వక ప్రయత్నం ద్వారా ఆనందం కలిగించాలి. డిగ్రీలో నేను క్లాసులో ర్యాంక్ స్టూడెంట్ గా ఉండి చివరిలో సీటింగ్ మారినందున 45 నిమిషాలు కూర్చుని వ్రాయక సీటు వెతుక్కోవడంలో పోయి చొక్కాతో సహా చెమటకు తడిసి "తెలుగు" పరీక్ష ఏమీ రాయలేకపోతే 33 మార్కులు వచ్చాయి. ఆ సర్వేశ్వరుడు ఆ తర్వాత జరిగిన "హ్యూమన్ అచీవ్మెంట్స్" అనే పేపర్లో 78 మార్కులు వస్తే తెలుగులో తగ్గిన రెండు మార్కులు కండోన్ చేసి పాస్ చేశారు. మన ప్రయత్నమే ప్రధానం. ఎలాంటి ప్రయత్నం? "హృదయపూర్వక ప్రయత్నం" చేస్తుంటే

రాకెట్ భూకక్ష్య నుంచి స్పేస్ లోకి ఎంటర్ అయ్యే ప్రయత్నం చేస్తుంటే ఆ సర్వజ్ఞమూర్తి కరుణిస్తారు. నీవు ఏమీ అధైర్యపడవద్దు. దుస్థితి అనుకోవద్దు. ఇది సత్యం. శ్రీ స్వామి సత్యసంధుడు. తన తోకా తొండము చూపి నీకు నిరాశ ఎదురయ్యేటట్లు చేయడు. నా మాట మీద నమ్మకం ఉంచి టెన్షన్ వదులు.

పెసల సుబ్బరామయ్య

---------------------శ్రీ సద్గురు దేవా శరణం శరణం ---------------------------

OM

గొలగమూడి

15-09-05


పూజ్య గురుబంధువులైన లక్ష్మక్క గారికి చిరంజీవి సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. అమ్మా నేను లెటర్ రాయలేదని బాధ పడవద్దు. నాకు మతిమరుపు ఎక్కువైంది. అందులో మాధవదాసు గారి చరిత్ర పూర్తి చేయాలని మీకు లెటర్ రాయడం మర్చిపోయాను. సాయి పరీక్ష బాగా వ్రాసాడని తలుస్తాను. మూడో పరీక్ష ఎలా వ్రాసింది ఇంకా లెటర్ రాలేదు. రేపు వస్తుందేమో! మాధవదాసు గారి చరిత్ర శ్రీ వెంకయ్యస్వామి వారు చదివించి వినిపించుకొని శరీరం ఎందుకు వదిలారో ఈరోజు మెరిసింది. తన













గురువు నేలపై వ్రాసిన మంత్రము, ఈటెలసాని తాటాకు పై వ్రాసుకుని చెవులపై పెట్టుకుపోయిందని పశువుల కాపరి చెబితే దాసుడు విన్నాడు. అంతేగాని దాసుడా మంత్రాన్ని కంటితో చూడలేదు, నోటితో ఉచ్చరించలేదు. ఆ మంత్రము దాసునికి ఈటెలసాని నుండి లభించక ముందే నాలుక లేని కోటిగంటలు భువన-బోంతరాళములు దద్దరిల్ల మ్రోగినవి. దేవతలందరూ వారిపై పుష్ప వర్షము కురిపిస్తారు. స్వయంగా శ్రీకృష్ణుడే వారికి సంపెంగ నూనె తలకద్దుతారు. ధర్మరాజు, విదురుడు, ద్రౌపతి మొదలైన వారంతా ఎంతో గౌరవంతో భక్తితో వారికి అభ్యంగన స్నానం చేయించి అలంకరించి నైవేద్యము హారతి ఇస్తారు. ఇట్టి గొప్ప మర్యాదలు జరిపి వారిని గౌరవించుటకు ఒకటే కారణం. నాలుక లేని కోటిగంటలు బోనబోంతరాళములు దద్దరిల్లేటట్లు వారి ఒక ముద్ద తినగానే మ్రోగడం. (అట్లే) ఆకు దొన్నలో బియ్యం నీళ్లు కడిగిపెట్టి కట్టెల పొయ్యిపై వంట చేయడమేమిటి? ఆకాశ మార్గాన వెళ్ళే హంసలు వారికి తమ నీడ గొడుగుగా పట్టి నీరు చూపడం ఏమిటి? వీటికి కారణమేమి? ఆలోచించాల్సిందే! దీనికి నాకు తోచిన జవాబు. శ్రీ వెంకయ్య స్వామి వారు చెప్పిన మాట “మంత్రం ఎక్కడుంది, తంత్రం ఎక్కడుంది. చూచుకుంటూ పోయేదే కదయ్యా! ఆశ పోతే అంతా పోతుండ్లా అయ్యా.” చూసుకుంటూ పోవడం, ఆశ పోవడం, సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురుసేవ ఈ మాటలు ఎంత సత్యాలో శ్రీ మాధవదాసు గారి చరిత్ర నిరూపిస్తున్నాయి. అందుకే వారు చదివించుకుని విన్నారు.

శ్రీ స్వామివారి ఆశీస్సుల కొరకు ప్రార్థిస్తూ

మీ పెసల సుబ్బరామయ్య

----------------------శ్రీ సద్గురు దేవా శరణం శరణం ---------------------------

OM

గొలగమూడి

21-02-05


పూజ్య గురుబంధువులైన శ్రీ జి. ఎస్. ఆర్. శాస్త్రి గారికి, లక్ష్మక్క గారికి నమస్కారములు. చి|| సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలగవలెనని ప్రార్థిస్తూ పె. సు. వ్రాయడం. మీరు ఇక్కడ నుండి హైదరాబాద్ వెళ్లిన మరు రోజు నుండి నాకు ఎడమ కాలు గజ్జల్లో గడ్డ లేచి, పగలక నొప్పి చేసింది. కట్టు నిలవదు, కట్టు కడితే కదలకుండా పడుకోవాలి. సుమారు పది రోజులు పూజకు, సత్సంగమునకు పోలేదు. శుక్ర, శనివారములకు పగిలింది. ఆదివారం మొత్తం పోయి నిన్న 22, 05న కళాశ్రీ వేశారు. మామూలుగా తిరుగుతున్నాను. సైకిల్ తొక్కుతున్నాను. నాలుగైదు రోజులు పగలు, రాత్రి నిద్ర పట్టేది లేదు. 12, 13, 14, 15, 16 తేదీల్లో నొప్పి పెద్దగా లేదు. అది శ్రీ స్వామి వారి దయ. అంత లావు గడ్డ ఉంటే చాలా నొప్పి ఉంటుంది. కానీ నొప్పి చాలా స్వల్పము. నిద్ర మాత్రం పట్టదు. నాలుగు రోజులు యాంటీబయాటిక్ మాత్రలు, రోజుకు రెండు లెక్కన ఎనిమిది మింగాను. దానివల్ల పూర్తిగా పైత్యం చేసి నిద్ర రాలేదు. నిమ్మరసం తోనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

పైత్యం పోయి మామూలు నిద్రకు వచ్చాను. ఈ యాంటీబయాటిక్స్ దెబ్బ విపరీతమైన ఆకలి! ఆరు దోసెలు పెద్దవి తినేది. చద్దన్నం తినేది. రాత్రి ఒంటిగంటకు అన్నం ఉంచుకొని తినేది. లేకుంటే దోశలు గోధుమపిండి - ఉప్మా రవ్వతో భయంకరంగా తిన్నాను. అప్పుడు సాయి పరిస్థితి అర్థమయింది. నేను అంత తిన్నా ఆయసం రాలేదు. మామూలుగా అయితే ఆయాసం తప్పక, అంత ఆహారం తింటే వచ్చి తీరుతుంది. ప్రస్తుతం మామూలు ఆహారానికి వచ్చాను. ఈ రోజు సోమవారం 21-02-2005 నుండి సత్సంగము, పూజకు పోతున్నాను. సాయి ఎక్కువ తినుచున్నాడని భయపడవద్దు. కక్కకుండా ఉంటే ఎంత తిన్నా పర్వాలేదు. అది నా అనుభవం. మామూలు కంటే మూడు రెట్లు ఎక్కువ తినేవాడ్ని. పాలు చెమిరేసి, గట్టి పెరుగు వేసుకునేది. అయినా యాంటీబయాటిక్స్ వల్ల కడుపులో దేవినట్లు ఉంటూ ఉండేది. పెరుగేసుకున్నా ఏమీ లేదు.

సాయి! ఏమి ఆవేశపడవద్దు. తొందరపడవద్దు. ఏ జీవి నోటిలో ఏ ధాన్యపు గింజ పడాలో దానిపై వ్రాసి ఉంచుతారట దైవం. నీళ్ళ ఋణం, నిద్ర ఋణం కాలం వ్యర్థమైందని ఎందుకు బాధపడడం? కాలం సద్వినియోగం చేసే ప్రయత్నం చెయ్యి. పుస్తకాలు చదువు, మననం చెయ్యి. తేడా, తేడా అని బాధపడవద్దు.

మరొక లెటర్ లో కంటిన్యూ చేస్తున్నాను.

---------------------శ్రీ సద్గురు దేవా శరణం శరణం --------------------------

OM

గొలగమూడి

22-02-05

Dear సాయి!

తొందరపడి గొలగమూడి రావద్దు. ఆశ పోతే అంతా పోతుండ్లయ్యా! అన్నారు శ్రీ స్వామి వారు. ఇక్కడికి వచ్చి సాధన చేసుకుంటే గొప్ప ఫలితమని నీ భావన. కానీ నీవు హైదరాబాదులో కొన్నాళ్ళు ఉంటే మంచిదని శ్రీ స్వామివారి ప్లాన్. సాయి చరిత్రలో ఒక భక్తుని “ఎక్కడో ఉండి ధ్యానాన్ని అభ్యసిస్తుండు, నీకు సర్వం సిద్ధిస్తుంది” అని చెప్పి అక్కడ సాయి దర్శనమిస్తారు. అలాగే ఇక్కడ ఉంటే నీకు అనేక తేడాలు వస్తూ స్థిమితం లేదు. కనుకనే హైదరాబాద్ పంపారు. అక్కడ నిశ్చలంగా వారిని ధ్యానిస్తూ ఉండాలి. అరవింద యోగిని జైలులో వేసినప్పుడు ఆయన ఎలా తన కాలాన్ని సద్వినియోగం చేసుకున్నారు? ఆ విధంగా మనం కూడా చేయాలని శ్రీ స్వామివారి ఆశయం. మనం అది మరిచిపోయి గొలగమూడిలో ఉంటేనే ఎక్కువ ఫలితము అని అనుకుంటాము. అది వివేకవంతమైన భావన కాదు. వారు పంపిన చోటుకు నిశ్చంతగా వెళ్లాలి. శ్రీ తిక్కస్వామి, శ్రీ ఎర్రస్వామి చరిత్ర అందుకే శ్రీ స్వామి వారు మనకు ఇచ్చారు.


నా అనుభవం. యాంటీబయాటిక్స్ మందులు వాడినప్పుడు ఒక వారం విపరీతంగా from 6.00 p.m to 6:00 a.m అంటే 12 గంటల్లోపు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మూడుసార్లు దోసెలు, ఇడ్లీ, కాఫీ, చెద్దన్నం తిన్నాను. ఆయాసం వస్తుందని భయపడ్డాను. కానీ రాలేదు. కనుక ఆహారం అతిగా తిన్నందుకు బాధ పడవద్దు. ఇప్పుడు నేను మందులు మాని నాలుగు రోజులైనా half లీటర్ పాలు తోడపెట్టించి పెరుగుతో అన్నం తింటున్నాను. కానీ ప్రస్తుతం మందులు మారిన నాలుగు రోజులకు కానీ ఆహారం నార్మల్ గా తిన్నంత మాత్రమే తినగలుగుతున్నాను. <u>నీ ప్రయత్నం అంతా మనసు భగవంతుని మీద నిలిపేందుకే చేయాలి.</u> అలా చేస్తూ ఉంటే మనం శ్రీ స్వామి వారి ఆజ్ఞ పాటించిన వారం అవుతాము, లేకుంటే "పోయే వాళ్ళని పోనిచ్చేదే కదా!" లిస్టులో చేరుతాము. రోసిరెడ్డిని శ్రీ స్వామివారు ఇంటికి వెళ్లి రమ్మంటే మాట్లాడకుండా శ్రీ స్వామివారికి చెప్పకుండా వెళ్లి వచ్చారు. అలా చేయాలి. కానీ "నిన్ను నేను వదిలి వెళ్ళను" అని, వారి దగ్గరనే కూర్చుంటే వారి ఆజ్ఞ మనం పాటించేదేముంది? వారు మనకు డైరెక్ట్ గా చెప్పలేదు కదా? అంటావు. నిన్ను బెంగుళూరు నుంచి గొలగమూడి తీసుకు వచ్చినప్పుడు చెప్పారా? పరిస్థితులలా కల్పించి వచ్చేటట్లు చేశారు. ఇప్పుడు అంతే! ఏమీ బాధపడకుండా సంతోషంగా కాలం సద్వినియోగం చేయి. శ్రీ స్వామివారి చరిత్రను చదువుతూ, నీ కామెంట్స్ తో ఇంగ్లీషులో వ్రాయి. మిలారేపా చరిత్ర "ముఖ్యమైనవి", "అతి ముఖ్యమైనవి" చదువుతూ నీ కామెంట్స్ తో ఇంగ్లీషులో వ్రాయి. నాకు లెటర్ వ్రాయి.

శ్రీ స్వామివారి ఆశీస్సులతో


పె. సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

********* సద్గురు దేవా శరణం శరణం *********

## సార్ సత్సంగం

...సరేఁ ఇప్పుడు ఈ అమ్మాయికి పెళ్లి చేస్తుంటారు, గనుక మళ్లా ఏంటంటే దాన్ని (బిల్డింగ్) శుభ్రం చేసి రిపేర్ చేసుకోవాలా. 10 మంది చుట్టాలు వస్తారు అని, మూడు సంవత్సరాలు కరస్పాండెన్స్ చేసినాం - పోస్టాఫీసు వారితో అద్దె ఇల్లు ఖాళీ చేయమని. ఈ పోస్ట్ ఆఫీస్ వాళ్ళు ఒక బెంచ్ వేసున్నాడు పక్కన. ఈ బెంచ్ తీస్తే గాని మనం కట్టడానికి లే ఈ గోడ! గోడ కట్టుకోవాలంటే ఈ గోడ పడకొట్టాలి కదా! గోడ పడేసి కట్టాలంటే ఈ పోస్ట్ ఆఫీసోడుకి ఓపెన్ అయిపోతుండ్లా వీళ్ళు కూడా రావచ్చు ఇక్కడికి, దొంగలు రావచ్చు. అందువల్ల వీడు సామానంతా ఇవతల రూమ్ లోకి సర్దుకొని మాకు పర్మిషన్ ఇవ్వాలన్నమాట, ఈ గోడ కట్టుకునేదానికి! మూడు సంవత్సరాలు కరస్పాండెన్స్ చేస్తే ఒక్క గాడిద కొడుకు స్పందన కాడు, ఏమి స్పందనే లేదు! సరేనంటాడు అంతే! ఎందువల్ల? తమో గుణం! పెరిగిపోయి ఉంది, బుడ్లు తాగి, టీవీలు చూసి, పులి బంగరాలు తిని, ఇవతల బడి ఇట్టా. కాగితం రాసిచ్చి పెళ్లి అంటున్నాడే! ఒరేయ్ నీ అమ్మాబడవ! మనం పోయి వాడిని ఆ సూపరిండెంట్ ను అడిగి వాడు పర్మిషన్ ఇప్పిద్దామని ఈ పోస్టుమాస్టర్ కి లేదు. మేము కాయితం వాడికి రాస్తే (సూపరిండెంట్కి), వాడు ఇంకా దగుల్ బోతు నా కొడుకు! వీడు ఒక బాటిల్ తాగితే, వాడు ఐదు బాటిల్స్ తాగుతాడు. డబ్బులు ఉన్నాయిగా! వాడు అసలు అనుకోడు. ఏమిటి? బిజీ!

అది మా కర్మ కూడా! వాడి ద్వారా అట్టా పని చేస్తుందది. చూసాడు, చూసాడు, చూసాడు వాడు వచ్చి నా దగ్గర కళ్ళనీళ్లు పెట్టుకున్నాడు, ఎవరు? చెల్లెలు అన్న ఉండ్లా,  ఏంది మామ! నేను ఇంటి నిండా ఇటుక రాళ్లు తెచ్చి పెట్టుకున్నాను, ఇసుక తెచ్చి పెట్టుకున్నాను, వాడు పర్మిషన్ ఇవ్వపోతే ఏం చేసేది? ఇది అయ్యేటట్టు లేదులే! ఆ పిల్లకి ఇప్పుడు పెళ్లి చేయలేము అన్నాడు. పెళ్లి చేయలేము అనే తలికి నాకు చర్రున మండింది. మండించాడు! మనం చేసింది కాదు ఈ పాడు. రేఁయ్ నేను రాస్తా ఈ తడవ నేను. మనిషిని చూడు, నువ్వు తిరగాలిరా వాడి చుట్టూ, సూపరిండెంట్ చుట్టూ తిరగాల! తిరగందే వాడు ఈయడు పర్మిషన్, నేను రాసిన కాగితం ఎత్తుకొని పోయి సూపరిండెంట్ కియ్యి అని అన్నా. బాగా వినండి ఇక్కడ. అప్పటివరకు నాకు ఆ ఐడియా లేదమ్మా నేను ఇకను రాయబోయే దాన్ని నాకు ఐడియా లేదు. సూపరిండెంట్ కి  రాయాలనే నేను వాడితో అన్నది.


కాగితం చేతికి తీసుకొని అట్టకు పెట్టుకున్నామయనా, బాంచత్! మార్చేసినాడు. మన బుర్రంతా మార్చేసినాడు. అది గాని తలుచుకుంటే ఆ క్షణము వరకు నాకున్న ఆలోచన ఏంటి? **మత్తః స్మృతిర్జ్ఞాన మపోహనంచ।** ఒరేయ్ నీకు వచ్చిన జ్ఞానం నేనే! అహంకరిస్తావేమో! నేను రాసినాను అనుకుంటావేమో! తప్పుడు గాడిద కొడక, నువ్వు కాదు రాసింది! నేను రాయించినా!  అట్లా అనుకుంటే, మనకు ఒక రవ్వంత వస్తది, మనం ఏదన్నా అంచు గడతాం, లేకపోతే నడుము విరచుకుంటాం మునగ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చెట్టెక్కి. ఆమాయన వెంటనే రాసేటప్పుడు To సూపర్ఇండెంట్ అని రాసేసా From పి.సుబ్బరామయ్య అని వ్రాశా! కింద బాడీ ఆఫ్ ది లెటర్లో చక చక చక మూడు మాటలే రాసానండి! చాలాసేపు రాయలేఁ! ఆలోచన, ఆలోచనే లేదు! **మిమ్మల్ని మూడు సంవత్సరాల నుంచి మేము అడుగుతున్నాం, పర్మిషన్ ఇవ్వమని. మా అమ్మాయికి పెళ్లి చేసుకోవాల. మీరు నాలుగు రోజుల లోపల మాకు పర్మిషన్ ఇస్తే ఇచ్చినారు. లేకుంటే రాత్రికి రాత్రి కట్టేస్తాను. నా పేరు ఇది! పెసల సుబ్బరామయ్య, నాది ఇల్లు, నువ్వు ఏం చేస్తావో ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో జాగ్రత్త!** ఇంకేం రాయలే! **మా అమ్మాయికి పెళ్లి చేయాల మూడు సంవత్సరాల నుంచి మీతో కరస్పాండెన్స్ చేస్తున్నాం! ఇదిగో ఫలాని డేట్, ఫలానా డేట్, ఫలాన డేట్! నా దగ్గర రికార్డు ఉంది. ఇవన్నీ రిమైండర్స్ ఇచ్చి ఉన్నాం! మీరు నాలుగు రోజుల లోపల పర్మిషన్ ఇస్తే ఇచ్చినారు, లేకుంటే గోడ పగలుకొట్టి తెల్లవారేసరికి కట్టేస్తాను. నా పేరు ఇది, నాది ఇల్లు అని రాసేసి సంతకం పెట్టి, నేనే! వాడి చేత పెట్టించలా, నేనే పెట్టినా!** రేఁయ్ ఈ కాయితం ఎత్తుకొని పోయి సూపరిండెంట్ చేతికియ్యి, వాడేమి చేస్తాడో వచ్చి నాకు చెప్పు, నీకు భయమైతే, వెంకయ్య స్వామి నన్నేమీ చేయడు! నేను వచ్చి కట్టిస్తా అక్కడనే ఉండి. ఒకరోజు రాత్రి పూట వదిలేస్తాను, స్వామికి దండం పెట్టి చీట్లు పెడతా! నీకు భయమైతే చెప్పు? లేకపోతే నేను రాను, నేను ఈడనే ఉంటాఁ నువ్వు కట్టించు! నలుగురు బేలుదారు వాళ్ళని పెట్టుకో, ఎంతండిఁ? ఇక్కడి నుంచి అక్కడి దాకా ఉంటది గోడ! ఇద్దరు బేలుదారోళ్ళు జాస్తి! ఆ పక్కోడు ఈ పక్కోడు ఉంటే. ఇద్దరు బేల్దారోల్ని మాట్లాడుకో! నలుగురు కూలోళ్ళని పెట్టుకో! చక చక చక ఈ లోడిన మట్టి

బయటకి వెళ్ళపోవాల! ఇక ముక్క కూడా ఉండకూడదు. అసలు ఎప్పుడు కట్టినాడు ఆ గోడ అనుకోవాల. చేయకుండా ఉండినావంటే తాట వలిచి పారనూకుతాను నిన్ను, అన్నా! ఆ మహానుభావుడు నడిపించేవాడు, ఎట్లా నడిపిస్తున్నాడో చూడండి! ఆమాయనె వీడు కాయితం ఎత్తుకొని పోయి, సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ దగ్గరికి పోలా వాడు, ముందు ఎత్తుకొని పోయి పోస్టుమాస్టర్ కి ఇచ్చినాడు. సార్! ఏంది సార్ మీరు ఇట్లా అంటుంటారే ఆయన ఇట్టా రాసినాడో చూడండి ఇట్లా చేస్తాడంట ఆయన వచ్చి అని! వాడికి జ్వరం వచ్చేసింది. ఓయమ్మో వాడు పగలకొట్టి కడతాడు కాబోల్నే! సూపరిండెంట్ నన్ను వాయించి పారనూకుతాడు, లంజాకొడుకా నువ్వు మూడేళ్లు నుంచి ఉంటే ఏం చేస్తున్నావు అని. మేము మర్చిపోతే నువ్వు చెప్పబడలేదా అని! అంటారు గామోనని. టక్కున ఈడు ఆ కాయితం ఎత్తుకొని సూపరింటెండెంట్ దగ్గరికి పోయినాడు. మమ్మల్నియైతే లోపలికి రానీరు. వాడు పోస్ట్ మాస్టర్ గనుక వాడిని లోపలికి పోనిచ్చినారు. చదువుకున్నాడు, సార్ ఆయన ఏంది ఇట్టా రాస్తున్నాడు సార్! ఒక గూండా రాసినట్టు రాసినాడు సార్ అని అది.. ఇది.. అన్నాడు. ఇట్టా చూశాడా! అయితే మూడేళ్ళ నుంచి ఏం చేస్తున్నావోయ్! గూండా! గీండా! అంటున్నావే, పళ్ళు ఊడకొడతారు వాళ్ళు. వాళ్ళ ఇంట్లో ఉండి వాళ్ళు పెళ్ళి చేసుకోవాలనుకుంటే పర్మిషన్ ఇవ్వకుండా, మీకు ఇష్టం వచ్చిన ఆడుతుంటారా మీరు! రేపు పొద్దుట లోపల ఖాళీ చేసేసి వాళ్లకు పర్మిషన్ కాయితం రాసి ఇచ్చేసేయ్! తీసుకొని రా, టైప్ చేసుకొని రమ్మను!

ఇంకేముంది. వాడే వాడి టైపిస్ట్ కి పెట్టి టైప్ చేసుకొని వచ్చాక, నేను మళ్లా క్యాంపుకి పోతానేమోనని, సంతకం చేసి, ముద్ర వేసి వాడి చేతికి ఇచ్చేసినాడు. రేపు లోపల నువ్వు ఖాళీ చేసేయాల ఆ రూమ్, ఈ కాయితం ఎత్తుకొని పోయి ఆ అబ్బాయికి ఈయి. అంటే గూండా వచ్చి ఇప్పుడు రాత్రి పూట కట్టబడలా! ఇంకేంటీ!

అసలు నాకు ఆ ఐడియా ఇచ్చింది ఆయనమ్మ! అది ఎంత గొప్పదంటే అసలు మొదట నేను ఊరికినే మామూలు మాటల్లోనే ఆయనకి రాసుకుందాం, అయ్యా! మా అమ్మాయికి పెళ్లి, మీరు ఇన్ని మాట్లు తిప్పుతుండారే, అని రాయాలనే ఎత్తుకున్నా! అట్ట తీసుకున్న తర్వాత, రాత్రికి రాత్రి కట్టిస్తాను, అనే మాట వచ్చింది. నా పేరు వ్రాసా కింద, వాడి పేరు వ్రాయలా! పక్కోడు పర్మిషన్ అడిగేది, పక్కోడు అడుగుతున్నాడు పర్మిషన్, పర్మిషన్ అడిగేది వాడు కాదు, నేను! నాది ఇల్లు ఆఁ! నువ్వు పోయి చెప్పుకో! ఏడనో! నాది ఇల్లు, ఆఁ! కాదంటావా? నిరూపించుకుంటావా నువ్వు? నాది కాదు ఇల్లు అని నిరూపించుకుంటావా? అంటే నేను కోర్టుకి తిప్పుకుంటాను, వాడు వస్తాడా కోర్టుకి?  చెప్పు, చెప్పు తీసుకొని కొట్టనా వాడిని! ఏముందండి వీధిలో పోతుంటే మెడకాయ మలచి/మడిచి చెంప మీద ఒక దెబ్బ కొడితే నాకొడుకు గిరగిరా తిరిగి పడతాడు. ఓఁ మహానుభావా! ఎన్ని పనులు చేస్తావయ్యా! మత్తః స్మృతిర్జ్ఞానం మపోహనం చ । అబ్బాఁ అబ్బాఁ నాయనా! గురువుగారు “భాను ప్రసాద్” గారు ఏడ నుండాడో గాని, ఎంత సేపు చెప్పేవాడోనమ్మా, మరుపు, స్మృతి,

జ్ఞానము, అపోహ, నేనేనంటే ఆయన దానిలో లీనంఅయిపోతాడు మనం తినలేదే? పెళ్ళాం నిద్రపోతుందే? రాత్రి ఒంటి గంట అయితే కూడా! ఎంత యక్టివ్ గా చెప్తుంటాడో!

## మహాత్ముల వాక్యాలు

- **తత్త్వ చింతన లేకుండా కేవలం ఆచార వ్యవహారాలను మాత్రమే పాటించడం అంటే భర్త పోయినా పర్వాలేదు నా మాంగల్యాన్ని కాపాడమని వేడుకోవడంలా ఉంటుంది.**
- **దైవం కానిది ఒక్క అణువు కనిపించినా సరే నీవు దైవానుభవాన్ని పొందలేదని గుర్తు.**

**శ్రీ సద్గురు సుబ్రహ్మణ్యం గారు, అత్యాశ్రమం, శ్రీ కాళహస్తి**



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**